# పల్లె దవాఖాన సందర్శన



దవాఖానలో జాతీయ క్వాలిటీ కంట్రోల్ బృందం సభ్యులు

రామగిరి, జనవరి 4: మండలంలోని కల్వచర్లలోని పల్లె దవాఖానను జాతీయ క్వాలిటీ కంట్రోల్ సభ్యులు గురువారం సందర్శించారు. దవాఖానలో అందుతున్న వైద్య సేవలపై క్వాలిటీ బృందం సభ్యులు నరేంద్ర, సింగోయ, సచిన్ కుమార్ సాహూ ఆరా తీశారు. వారి వెంట సర్పంచ్ గంట పద్మ వెంకటరమణారెడ్డి, జిల్లా వైద్యాధికారి ప్రమోద్‌కుమార్, జిల్లా క్షయ వైద్యాధికారి సుధాకర్ రెడ్డి, జిల్లా ఎన్‌సీడీ ఆఫీసర్ మధుకర్, వైద్యాధికారి ప్రదీప్‌కుమార్, సీహెచ్‌వో భరత్, డీపీఎంవో జయకర్, స్టాఫ్ నర్సు, సిబ్బంది ఉన్నారు.

# ప్రైవేట్ కంపెనీల దిష్టిబొమ్మ దహనం

కోల్‌సిటీ, జనవరి 4: సింగరేణి ఉపరితల గనుల ప్రభావిత ప్రాంతాల నిరుద్యోగులకు 80 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేశ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక ఓసీపీలోని ప్రైవేట్ ఓబీ కంపెనీ ఇతర ప్రాంతాల కార్మికులను పనుల్లోకి తీసుకోవడాన్ని నిరసిస్తూ గురువారం గోదావరిఖని ఫైవింక్లయిన్ చౌరస్తా వద్ద ఓబీ కంపెనీల దిష్టిబొమ్మను దహనం చేశారు. స్థానికులను ఉద్యోగాల్లో చేర్చుకోకుంటే ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఓసీపీ–5లో మధ్యాహ్నం 3.30 గంటల ప్రాంతంలో హెచ్చు పేలుళ్లతో భూకంపాలను తలపిస్తున్నాయని తెలిపారు. పేలుళ్ల తాకిడిని నియంత్రించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రేణికుంట్ల నరేంద్ర, ఎం.శ్రీనివాస్, అనిల్‌కుమార్, నజీర్, సాయి, శంకర్, రాంకిరణ్, వాసు పాల్గొన్నారు.



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు



జూలపల్లి : దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు



పెద్దపల్లి : దరఖాస్తుల వివరాలు తెలుసుకుంటున్న మున్సిపల్ చైర్‌పర్సన్



కోల్‌సిటీ : దరఖాస్తుదారులతోమాట్లాడుతున్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

# పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక

జూలపల్లి/ఎలిగేడు/సుల్తానాబాద్/సుల్తానాబాద్ రూరల్, జనవరి 4 : పైరవీలకు తావు లేకుండా పారదర్శంగా లబ్ధిదారులను ఎంపిక చేసి అర్హులకు సంక్షేమ పథకాలు అందిస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్పష్టం చేశారు. జూలపల్లి, బాలరాజ్‌పల్లి, ఎలిగేడు మండలం లోకపేట, రాములపల్లి, సుల్తానాబాద్ మున్సిపల్‌తో పాటు తొగర్రాయిలో నిర్వహించిన ప్రజా పాలన సభలకు ఎమ్మెల్యే హాజరయ్యారు. ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. దశల వారీగా పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని వెల్లడించారు. జూలపల్లి నుంచి పెద్దపల్లి దాకా డబుల్ రోడ్డు, జూలపల్లి–పెద్దాపూర్ గ్రామాల మధ్య హుస్సేనిమియా వాగుపై వంతెన పునర్నిర్మాణం చేపట్టడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. లోకపేటలో రామాలయాన్ని దర్శించుకొని పూజలు చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**అర్హులకు పథకాలు అందించాలి**

పెద్దపల్లి, జనవరి4: అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ సూచించారు. పట్టణంలోని 31, 32, 33, 34, 35, 36 వార్డులో ప్రజాపాలన సభలు నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో 31, 32వ వార్డు సభలు నిర్వహించగా అదనపు కలెక్టర్, మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతారెడ్డి సందర్శించారు. గురువారం 2321 దరఖాస్తులు వచ్చా యని కమిషనర్ ఆకుల వెంకటేశ్ వెల్లడించారు.

**గ్రామసభలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్**

ఓదెల, జనవరి 4: కొలనూర్, కొమిరె గ్రామాల్లోని ప్రజా పాలన గ్రామసభలను అడిషనల్ కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్ సందర్శించారు. పొత్కపల్లిలో ప్రజాపాలన గ్రామ సభ జరిగింది. కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

పెద్దపల్లి రూరల్, జనవరి 4 : మండలంలోని గౌరెడ్డిపేట, ముత్తారం, కనగర్తి, కాపులపల్లిలో గురువారం ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ బండారి స్రవంతి శ్రీనివాస్‌గౌడ్, తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపీడీవో రాజు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

**గ్రామ సభలు**

ధర్మారం,జనవరి 4: నర్సింహులపల్లి, పైడిచింతలపల్లి, సాయంపేటలో గ్రామ సభలు నిర్వహించారు. ఎంపీడీవో జయశీల, తహసీల్దార్ రజిత, ఎంపీవో రమేశ్, ఏవో ఎస్ఎంఎస్ పూర్ణిమ, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**అర్జీల స్వీకరణ**

మంథని, జనవరి 4: పట్టణంలోని బోయినిపేట ప్రాథమిక పాఠశాలలో 6వ వార్డు ప్రజల నుంచి 514, పెంజేరు కట్టలోని గణపతి మండపంలో 13వ వార్డు ప్రజల నుంచి 314, మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్ నుంచి 41 దరఖాస్తులు మొత్తం 869 దరఖాస్తులను స్వీకరించినట్లు మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి తెలిపారు. ఈ దరఖాస్తుల ప్రక్రియను ఆర్డీవో హనుమానాయక్ పరిశీలించారు. కార్యక్రమంలో సీడీపీవో పద్మశ్రీ, ఏఈ రాజమల్లయ్య పాల్గొన్నారు.

**మంథని రూరల్‌లో..**

మంథని రూరల్, జనవరి 4: మండలంలోని 34 పంచాయతీల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించినట్లు ఎంపీడీవో రమేశ్ తెలిపారు.

రామగిరి, జనవరి 4: ఆదివారంపేట, ముస్త్యాలలో ప్రజా పాలన సభలను ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, మంథని ఆర్డీవో హనుమా నాయక్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రారంభించారు.ఎంపీడీవో ఇనుముల రమేశ్, తహసీల్దార్ రామచంద్రం, ప్రత్యేక అధికారి సాయినాథ్, డీఎల్పీవో రాంబాబు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## రేపటి వరకు దరఖాస్తుల స్వీకరణ

కోల్‌సిటీ, జనవరి 4: ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు గాను ఈ నెల 6 వరకు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ తెలిపారు. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని 41,42 డివిజన్లలో నిర్వహిస్తున్న ప్రజాపాలన వార్డు సభలను కలెక్టర్ గురువారం సందర్శించారు. గ్యారంటీ పథకాలతోపాటు ఇతర అంశాలపై ప్రజలు అధికంగా దరఖాస్తు సమర్పిస్తున్నారనే అంశాన్ని అధికారులతో చర్చించారు. ఇతర సమస్యలపై దరఖాస్తుల స్వీకరణకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు. రేషన్ కార్డుల దరఖాస్తులను ప్రత్యేక కౌంటర్ ద్వారా స్వీకరించాలన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ అనిల్‌కుమార్, కమిషనర్ నాగేశ్వరరావు, కార్పొరేటర్లు, అధికారులు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT PEDDAPALLI
O.S.No. 46 of 2013
Between:
M/s. Kapil Chit Funds Pvt. Ltd.
Peddapalli Branch
Rep.by it's Asst. Manager
M.Raghuram S/o. Shankaraiah
R/o. Godavarikhani ...Plaintiff
And
MUDA SHEKAR & Others ...Defendants
To
D2. ROUTH LAXMAN, S/o. MONDAIAH
Age: 37 Years, Occ: Security Guard
S&PC, RG-I, R/o. Q.No. T2-692,
GM Colony, Godavarikhani
Dist. Peddapalli
D3. ADEPU RAJARAM, S/o. RAMULU
Age: 57 Years, Occ: Dill Operator
Medipally-OC, RG-I, R/o. Q.No.T2-260, Vidyanagar,
Godavarikhani, Dist. Peddapalli
D4. EDUNURI POCHAIAH, RAJAIAH
Age: 54 Years, Occ: General Mazdoor
Medipally,OC, RG-I, R/o. Q.No. L-22,
Housing Board Colony, Ramagundam
Dist: Peddapalli
NOTICE
Whereas the Petitioner/Plaintiff Chit Fund Company, in the above suit has instituted for recovery of money and the same is posted for your appearance in the above said Court on the **28-01-2024** by 10.30 am If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided exparte.
//By order of the Court//
Sd/- S. Sanjay Kumar, T. Ashok
Advocates, Peddapalli

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319403-All
CHANGE OF NAME
★I, ALALA JALANDHAR, R/o. H.No. 1-8, Ammakkapet, Ibrahimpatnam, Jagityal, TS. Changed My Name as ELALA JALANDHAR, S/o. Elala Chinna Gangaram.
NT-319317
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

# అర్హులందరికీ 'అభయ హస్తం'



దరఖాస్తులు తీసుకుంటున్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్

కోల్‌సిటీ, జనవరి 4: అర్హులందరికీ అభయహస్తం పథకాలు అందుతాయని, ఎవరు కూడా దళారులను ఆశ్రయించవద్దని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. 46వ డివిజన్ కాకతీయ నగర్‌లో గురువారం ప్రజా పాలన వార్డు సభను ఆయన ప్రారంభించారు. అనంతరం ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారంటీలను నెరవేర్చడానికే ప్రభుత్వం ప్రజాపాలన వార్డ సభలు నిర్వహిస్తున్నదని తెలిపారు. ప్రభుత్వ పథకాలు అందిస్తామని ఎవరైనా ప్రలోభాలకు గురి చేస్తే వెంటనే తనకు గానీ, పోలీస్ అధికారులకు గానీ సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మేయర్ అనిల్‌కుమార్, కమిషనర్ నాగేశ్వరరావు, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, పాతపెల్లిలక్ష్మి, ఫక్రొద్దీన్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు. 41,42, 43,44, 45,47,48 డివిజన్లలో నిర్వహించిన వార్డు సభలను మేయర్ అనిల్‌కుమార్, కమిషనర్ నాగేశ్వర్ ప్రారంభించారు.

**ఆశీర్వాద సభ**

ఇంటర్ డినామినేషనల్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో మార్కండేయ కాలనీలోని ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే మక్కాన్ సింగ్‌ను ఐపీఎఫ్ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. రామగుండంను మాంచెస్టర్ ఆఫ్ ఇండియాగా అభివృద్ధి చేస్తానని, పాస్టర్ల గౌరవ వేతనం పెంపు, క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఐపీఎఫ్ అధ్యక్షుడు పాస్టర్ ఎం ప్రకాశ్ అధ్యక్షతన నిర్వహించిన సభలో 11వ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్విని ప్రకాశ్, ఐపీఎఫ్ జనరల్ సెక్రెటరీ జీ థామస్, ఉపాధ్యక్షులు లాజరీస్, ఇశ్రాయేలు, మహిపాల్ రెడ్డి, నెల్సన్, గాబ్రియేల్, సామ్యేల్ , అభిషేక్ పాల్, జాన్ వెస్లీ పాస్టర్లు పాల్గొన్నారు.

**ప్రభుత్వ దవాఖానను సందర్శించిన ఎమ్మెల్యే**

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 4: గోదావరిఖని ప్రభుత్వ ఏరియా దవాఖానను ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ గురువారం సందర్శించారు. దవాఖానలో రోగులతో మాట్లాడిన ఎమ్మెల్యే వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ హిమబిందు, వైస్ ప్రిన్సిపాల్ నరేందర్, సూపరింటెండెంట్ దయాల్‌సింగ్ ఉన్నారు.



అనఘాష్టమి వ్రతం..

మంథని పట్టణంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో గురువారం అనఘాష్టమి వ్రతం ఘనంగా నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకుడు వెంకట్రాజం శర్మ ఆధ్వర్యంలో మహిళలు వ్రతమాచరించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

- మంథని, జనవరి 4

## పరామర్శ

ధర్మారం,జనవరి 4: ధర్మారం మండల కేంద్రనికి చెందిన ఎలగందుల రాజేశం కుటుంబాన్ని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం పరామర్శించారు. బుధవారం రాత్రి రాజేశం మరణించాడు. విషయం తెలుసుకున్న విప్ అడ్లూరి రాజేశం కుటుంబాన్ని పరామర్శించారు.

పెద్దపల్లి రూరల్, జనవరి 4: నిట్టూరు మాజీ సర్పంచ్ ఆరెపల్లి వెంకట్రాజం తల్లి, ప్రస్తుత సర్పంచ్ ఆరెపల్లి కవిత అత్తమ్మ ఆరెపల్లి దుర్గమ్మ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని తాజా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి గురువారం పరామర్శించారు. దుర్గమ్మ మృతిగల కారణాలను కుటుంబసభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట స్థానిక నాయకులు ఆకుల సువర్ణ శ్రీనివాస్, కాసర్ల జనార్దన్ రెడ్డి, మాదారాపు వేణుగోపాల్‌రావు పాల్గొన్నారు.

## 8న సమావేశం

సుల్తానాబాద్, జనవరి 4 :సుల్తానాబాద్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 8న నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శశికళ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొట్టమొదటి సారిగా నిర్వహిస్తున్న ఈ సమావేశానికి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు హాజరు కానున్నట్లు తెలిపారు. ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు అధ్యక్షతన నిర్వహించనున్న సమావేశానికి సభ్యులు, అధికారులు హాజరు కావాలని కోరారు.

## విద్యార్థులకు అభినందన

జ్యోతినగర్, జనవరి 4: ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్‌లో ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లోని శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన 34 మంది విద్యార్థులు మొదటి లెవెల్‌లో ఉత్తీర్ణులై సెకండ్ లెవెల్ పరీక్షలకు అర్హత సాధించారు. ఈ మేరకు గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో కరికులం బోధన ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ ఉదయ్‌కుమార్ అభినందించారు.

## కేటీఆర్‌ను కలిసిన నల్ల మనోహర్ రెడ్డి

పెద్దపల్లి కమాన్, జనవరి 4 : మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావును బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నల్ల మనోహర్‌రెడ్డి హైదరాబాద్‌లో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. ఇక్కడ పలువురు బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

# జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక




విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే విజయ రమణారావు

పెద్దపల్లి కమాన్, జనవరి 4 : గోదావరిఖని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి డాడ్జ్ బాల్ పోటీల్లో పెద్దపల్లి గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు ప్రతిభ చూపి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులు బండి సాత్విక్, ఎండీ ఇమ్రాన్‌ను ఎమ్మెల్యే విజయరమణారావు అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ అల్లెంకి రజనీ, ప్రిన్సిపాల్ విజయ్, రజియొద్దీన్, స్రవంతి, నవీన్ పాల్గొన్నారు.

# స్వీయ నియంత్రణ చర్యలు పాటించాలి



మాట్లాడుతున్న వైద్యాధికారి

రామగిరి, జనవరి 4: మళ్లీ కరోనా కేసులు పెరుగుతున్న దృష్ట్యా సింగరేణి కార్మికులు అప్రమత్తంగా ఉంటూ స్వీయ నియంత్రణ జాగ్రత్తలు పాటించాలని వైద్యాధికారి పద్మ సూచించారు. ఏపీఏ పరిధి అడ్రియాల లాంగ్‌వాల్ గని ఆవరణలో గురువారం కొవిడ్ నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. దేశంలో మళ్లీ కేసులు పెరుగుతున్నాయని, కార్మికులు శుభ్రత విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. పౌష్టికాహారం తీసుకోవాలని, మాస్కులు ధరించడం ఉత్తమ అలవాటుగా చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌వోఎం కే జనార్దన్, సీనియర్ పీవో రవిచంద్ర, ఉద్యోగులు ఉన్నారు.

# సీఎండీకి అధికారుల సంఘం వినతి



వినతి పత్రం అందజేస్తున్న అధికారుల సంఘం నాయకులు

గోదావరిఖని, జనవరి 4: సింగరేణి నూతన సీఎండీగా బాధ్యతలు చేపట్టిన బలరాంను అధికారుల సంఘం నాయకులు గురువారం కలిసి పలు సమస్యలు విన్నవించారు. ల్యాప్‌టాప్ కొనుగోలుకు రూ.1.20 లక్షలు చెల్లించాలని, గతంలో యాజమాన్యం ఇచ్చిన హామీల్లో భాగంగా అధికారుల పిల్లలకు ఐఐటీ, ఐఐఎం ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉద్యోగులకు ఉచిత విద్యుత్, దివ్యాంగ అధికారులకు 4 శాతం పెర్క్స్ అదనం చెల్లించాలని, రిటైర్డు అధికారులకు లాభాల వాటా చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో సీఎంవోఏఐ అధ్యక్షుడితో పాటు ఇన్‌చార్జి జీఎం సైదులు, పోనగోటి శ్రీనివాస్, డేవిడ్, మధుకర్,రాము ఉన్నారు.

**సీఅండ్ఎండీని కలిసిన కార్పొరేటర్**

యైటింక్లయిన్ కాలనీ, జనవరి 4: సింగరేణి సంస్థ సీఅండ్ఎండీగా అదనపు బాధ్యతలు స్వీకరించిన ఎన్ బలరాం నాయక్ 15వ డివిజన్ కార్పొరేటర్ బదావత్ శంకర్‌నాయక్, సింగరేణి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# సులువుగా అర్థమయ్యేలా బోధించాలి



మాట్లాడుతున్న డీఈవో మాధవి

**జిల్లా విద్యాధికారి మాధవి**

ధర్మారం,జనవరి4:విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా బోధించాలని, ఇందుకు బోధనోపకరణాల పద్ధతి మేలని జిల్లా విద్యాధికారి మాధవి అన్నారు. మండలంలోని పత్తిపాక జడ్పీ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ స్థాయిలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు నిర్వహించిన 'బోధనోపకరణాల మేళా (టీఎల్ఎం)కార్యక్రమానికి హాజరయ్యారు. మండలంలోని 18 పాఠశాలల నుంచి ఉపాధ్యాయులు బోధనోపకరణాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం కేపీ నరేందర్‌రావు, ఆర్పీలు అత్తె రాజారాం, బీ జలపతి, వెంకటరమణా రెడ్డి, సీఆర్పీ ఏదుల్ల ప్రేమ్ సాగర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గంజాయి నిర్మూలనకు స్పెషల్ డ్రైవ్

- రామగుండం సీపీ రెమా రాజేశ్వరి



ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 4: రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయిని పూర్తి స్థాయిలో నిర్మిలించేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు రామగుండం సీపీ రెమా రాజేశ్వరి తెలిపారు. వన్‌టౌన్ పరిధి విఠల్‌నగర్, తిలక్‌నగర్ ప్రాంతాలకు చెందిన ఇద్దరి నుంచి చిన్న చిన్న ప్యాకెట్లలో నింపిన 80 గ్రాముల డ్రై గంజాయిని గురువారం పట్టుకున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడారు. గంజాయి సరఫరా, నిల్వ, అమ్మకాలు చేసే వారిపై చర్యలు తీసుకుంటున్నట్లు సీపీ తెలిపారు. ఇప్పటి వరకు గంజాయి స్మగ్లింగ్, రవాణా చేస్తూ పట్టుబడి జైలు నుంచి వచ్చాక ఇప్పుడేం చేస్తున్నారని క్షేత్రస్థాయిలో విశ్లేషణతో వారికి కౌన్సిలింగ్, ముందస్తుగా బైండోవర్ చేస్తున్నట్లు తెలిపారు.

# ఎంపీ వెంకటేశ్‌నేతను కలిసిన కార్పొరేటర్

జ్యోతినగర్, జనవరి 4: పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేశ్ నేతను హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో రామగుండం 20వ డివిజన్ కార్పొరేటర్ కన్నూరి సతీశ్ కుమార్ గురువారం కలిశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపీ స్థానంలో బీఆర్‌ఎస్ జెండాను ఎగురవేయాలని ఎంపీ సూచించారు.

# ఆటో, లారీ ఢీకొని ఆరుగురికి గాయాలు

అంతర్గాం, జనవరి 4: బ్రాహ్మణపల్లి క్రాస్‌రోడ్ వద్ద లారీ, ఆటో ఢీకొన్నాయి. ఈ ఘటన గురు వారం జరిగింది. ఆటోలో ప్రయాణిస్తున్న ఆరుగురికి గాయాలైనట్లు ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు. పెద్దపల్లి మండలం అందుగులపల్లికి చెందిన ఒకే కుటుంబంలోని ఆరుగురు కయ్యాడ నారా యణ, చంద్రశేఖర్, కనుకమ్మ, నందిని, రిషిత, మేఘన గోలివాడ గోదావరికి స్నా నాలకు వెళ్తున్నారు. అదే సమయం లో రామగుండం వెళ్తున్న లారీ బ్రాహ్మణపల్లి క్రాస్‌రోడ్ వద్ద ఆటోను ఢీకొట్టింది. ఆటో బోల్తాపడి అందులో ప్రయాణిస్తున్న ఆరుగురు గాయాలపాలయ్యారు. విషయం తెలుసుకున్న అంతర్గాం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను 108లో కరీంనగర్ దవాఖానకు తరలించారు. ఆటో డ్రైవర్ అంతగిరి సదయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.